

# కల కరిగింది

సరితాదేవి

సరోజ పుస్తకాలను తీసుకొని కాలేజీకి బయలుదేరింది. మలుపు తిరగబోయేంతలో అటు నుండి ఒకయువకుడు తెల్లకోటు చేతిమీద వేసుకొని 'స్టెతో' పట్టుకొని అదేమలుపుతిరుగుతూ రోజూ మాదిరే సరోజవైపు ఒకసారిచూసి ముందుకుసాగి పోయాడు. అతణ్ని చూడకూడదనుకుంటూనే చూసి ముందుకుసాగింది సరోజ

"ఎవరతను? తనవైపు రోజూ ఎందుకలా చూస్తాడు? తను అందంగా ఉందని' ఒకరోజైతే ఏదోలే అనుకోవచ్చు. కాని ప్రతిరోజూ తను కాలేజీకి బయలుదేరి ఆ మలుపుదగ్గరకు వచ్చినప్పుడే అతడు వాడ ఆ టైమప్పుడే ఆ మలుపుదగ్గరే ఎందుకు ఎదురవ్వాలి? అతని ఉద్దేశ్యం ఏమిటసలు' పోనీ రోడ్ సైడ్ రోమియో అనుకుందామా అంటె పోకిరీ లక్షణాలే కనబడవతనిలో. ఒకసారి మాత్రం తనవైపుచూసి ముందుకువెళ్తాడు. అంతే! అంతకుమించి ఏమిచేయడు. ఎందుకు ప్రతిరోజూ యిలా జరుగుతుంది? ఈనాలుగైదు నెల్లో ప్రతిసారి తను అతనివైపు చూడకూడదనుకుంటూనే చూస్తుంది. దీనికంతటికి కారణం ఏమిటి?' రోజూ మాదిరే, తనలోతను ప్రశ్నించుకుంది

రోజులు గడుస్తున్నాయి. సరోజలో, ఆ యువకునిలో మార్పేమిలేదు. ప్రతిరోజూ కళ్ళతో చూసుకుంటూనే వున్నారు. కాని మునుపటి చూపులో ఒక్క ఆసక్తి కనపించేది. రాను రాను యిప్పుడు ఆసక్తిస్థానానే ఆరాధన ప్రేమనిండి యుండేవి. సరోజ యిప్పుడు తనకు తెలియకుండానే అతన్ని మనసులో ప్రేమించ సాగింది

అతనిప్పుడు ఎదురు పడితే మునుపటిలా చూపులో చూపు కలపలేకపోతోంది. ఏదో సిగ్గు ఆ సమయంలో ఆవరించేది. అలాంటప్పుడు లోలోపలే తన్ను తాను తిట్టుకొనేది.

సరోజ ఆరోజు కాలేజీకి సెలవు పెట్టింది. సెలవు పెట్టటానికి ఎంత బాధపడిందంటే తన కాలు నొప్పికన్నా విపరీతంగా బాధ పడింది. అందుక్కారణం రోజు మాదిరే అతన్ని చూడలేక పోతున్నానే అని

అదేమిటో రాత్రి నుండి కాలు విపరీతంగా నొప్పి పెడ్తోంది. తెల్లారి లేచేసరి కల్లా కాలు వాయటమే కాకుండా పాదం కూడ ఉబ్బి విపరీతంగా నొప్పి పెడ్తోంది. ఇదంతా సరోజ తల్లి సుందరమ్మ చూసి "పదమ్మా! డాక్టరుదగ్గరకు వెళ్దాం" అంది.

"ఎందుకులేమ్మా! అదే తగ్గిపోతుంది!" అంది బరవేసుకుంటూ. "చాల్లే! ఊరుకోవే! పాదంవాచి ఒకటె నొప్పంటూ మళ్ళీ డాక్టరుదగ్గరకు వెళ్ళనంటావేం! పద! పద!" అని తొందర చేసింది.

సరోజ ఏమనుకుందో ఏమో! "సరేనమ్మా! వెళ్ళొస్తాను" అంది లేచి కుంటుకుంటూ గుమ్మం దగ్గరకు వెళ్తూ.

"అదేమిటె ఒక్కదానివే వెళ్తావా! పద నేను కూడా వస్తాను" అంది గుమ్మందగ్గిరకువచ్చి.

"వద్దులేమ్మా! నాకుతెలియని డాక్టరుకాదుకదా! రిక్షామీదవెళ్ళి రిక్షామీదవస్తాను." అని అప్పుడే వాకిట్లోఆగిన రిక్షాఎక్కింది సరోజ.

రిక్షావచ్చి హాస్పటల్ముందాగింది సరోజ రిక్షా దిగి హాస్పటల్లోకి నడిచింది. ప్రైవేటుహాస్పిటలు మూలాన నీటుగాఉంది. కోలాహలంగా లేదు. మెల్లగా కుంటుకుంటూవెళ్ళి అక్కడున్న కుర్చీలో కూర్చుంది.

తనకంటె ముందువచ్చిన పేషంట్లందరూ వెళ్ళిపోయింతరువాత మెల్లగా స్ప్రింగ్‌డోర్ తెరచుకొని లోపలికి అడుగుపెట్టింది.

తలుపు దగ్గర శబ్దమయేసరికి అప్పటివరకు తల వంచుకొని రాసుకుంటున్న డాక్టర్ తలెత్తిచూసాడు. సరోజను చూస్తూనే డాక్టరు ఆశ్చర్య పోయాడు. సరోజకూడా ఆశ్చర్య పోయింది. ఇద్దరూ నిమిషం ఒకర్నొకరు చూసుకున్నారు.

సరోజకు కాలు నొప్పిపుట్టటంతో... "అబ్బా"! అన్నది. నిలబడి ఉండటం మూలానా నొప్పి ఎక్కువయింది.

"అబ్బా!" అన్న సరోజ మాటతో రాజశేఖర్ ఉలిక్కిపడి లేచి సరోజకు దగ్గరగావచ్చి కూర్చోండి" అని కుర్చీచూపించాడు.

సరోజ కూర్చుంది. రాజశేఖర్ తను కూర్చున్నాడు. తన సంగతి అతనికి ఎలా చెప్పాలో తెలియటలేదామెకు. ఆమెను ఏమని పలుకరించాలో తోచలేదాతనికి.

"మి ఆరోగ్యం బాగోలేదా? వివరంగా చెప్తే.." అని అర్థోక్తిలోనే ఆపి సరోజ ముఖంలోకి చూసాడు.

అవకాశం జారవిడువక తన బాధేమిటో చప్పున చెప్పేసింది సరోజ.

శేఖర్ వంగి సరోజ పాదం వైపు చూశాడు. తెల్లగా అందంగా ఉన్న పాదం వాయటం మూలానా మరీ తెల్లగా అందంగా ఉంది. కొద్దిసేపలా చూసిం తరువాత చెయ్యి పెట్టి పాదం మీద గట్టిగా నొక్కాడు.

అప్పటి వరకు అతని ప్రతి కదలికను ఆసక్తితో చూస్తున్న సరోజ అతనలా ఒక్కసారి నొక్కేసరికి బాధకుతట్టుకోలేక "అమ్మా" లేదు పెద్దగాఅని యింకా నొక్కుతాడేమోనని తన రెండు చేతులూ వేసి అతని చేతిని పట్టుకున్నది. అప్పటి సరోజకు తను ఏం చేసిందో కూడా తెలియదు.

తన చేతిని తాకిన సరోజ చేతుల వైపు ఒకసారి చూసి మృదువుగా నొక్కి..."చాలా నొప్పిగా ఉంటను కుంటాను" అన్నాడు చేతులు కడుక్కొని టవలుతో తుడుచుకుంటూ.

"ఔను విపరీతంగా ఉంది నొప్పి!" చెప్పింది.

"ఎప్పటి నుండి యిలా వుంది మీకు?"

రెండు రోజుల నుండి కొద్దిగా నొప్పిగా ఉంది. అదే తగ్గి పోతుందను కున్నాను. కాని యీ రోజు తెల్లారిలేచి చూసేసరికి నొప్పితోపాటు కాలుకూడా వాచిఉంది! క్లుప్తంగా చెప్పింది.

"ఐ. సీ!" అని కాగితంమీద ఏదో రాసి ఏదో గుర్తుకొచ్చి. "అన్నట్టు మి పేరు చెప్పలేదు?" అడిగాడు.

"మీ రడిగితేగదా చెప్పటానికి' మనసులో అనుకొని "సరోజ' మెల్లగా చెప్పింది.

శేఖర్ చీటీ సరోజ చేతికిచ్చి అలమరలోవున్న టాబ్లెట్ల సీసానొకదాన్ని తీసి అందులోని రెండు మాత్రలు పొట్లం గట్టి యిచ్చి "ఇవి వేసుకోండి! నర్సు ఇంజెక్షను చేస్తుంది బాధ తగ్గిపోతుంది"

అన్నాడు.

సరోజ మెల్లగాలేచి "నమస్తే" చెప్పి కుంటు కుంటూ బయటకు వచ్చింది. శేఖర్ అరసెకను సరోజ వెళ్ళినవైపు చూసి తలదించుకొని ఏదో వ్రాసుకోసాగాడు.

ఇంజెక్షను చేస్తున్న నర్సుతో "పెద్ద డాక్టరు గారు లేరాండి? ఈ డాక్టరెవరు? ఎప్పుడొచ్చారు" అని అడిగింది.

"మీకు తెలియదా? పెద్ద డాక్టరుగారు అమెరికా వెళ్ళారు యిప్పుడొచ్చిన డాక్టరుగారు పెద్ద డాక్టరుగారి స్నేహితుని అబ్బాయట డాక్టరు ప్యాసయి రెండు సంవత్సరాలైందట. ఆయన వచ్చేవరకు నర్సింగ్ హోమ్‌ని యీయనకు అప్పగించారు" అనిచెప్పింది.

"ఓహో, అలాగా!" అని నర్సుకుచెప్పి బయటకు వచ్చింది. నాలుగురోజుల్లో కాలునొప్పిపూర్తిగా తగ్గిపోయింది. సరోజ కాలేజీకి వెళ్ళివస్తున్నది. నాలుగురోజుల్లోనే శేఖర్, సరోజలు సన్నిహితులైనారు. ఇప్పుడు సరోజ మనసునిండా శేఖర్ రూపమే నిండిపోయింది

ఆరోజు కాలేజీనుండి వచ్చింది సరోజ. ఉదయంనుండి రాజశేఖర్ గురించి తీవ్రంగా ఆలోచించి ఒకనిర్ణయానికి వచ్చింది. "అరే! తనలాగే అతనుకూడా తన్ని ప్రేమిస్తున్నాడో లేదో తెలుసుకోవాలి" దానికి తగ్గట్టుప్లానుకూడా వేసింది.

సరిగ్గా ఆరుగంటలయ్యేటప్పటికి చక్కగా ముస్తాబయింది. స్నేహితురాలియింటికి వెళ్తున్నానని చెప్పి హాస్పిటలుకు బయలుదేరింది.

రోగులెవ్వరు లేనందున సరోజ డోర్‌దగ్గరకు వెళ్ళి మెల్లగా తలుపు తట్టి మే ఐ కమిన్ ప్లీజ్! అంది.

"యస్! కమిన్! లోపలి నుండి జవాబురాగానే డోర్ తెరుచుకుని కాస్త కుంటు కుంటూ వెళ్ళింది.

సరోజను చూస్తూనే 'రండి! కూర్చోండి" అని కుర్చీచూపించాడు సరోజ కుర్చీలో కూర్చుని నొప్పి పూర్తిగా తగ్గిపోయిందనుకున్నాను. కాని ప్రొద్దుట నుండి కొద్దిగ నొప్పిగా ఉంది. మీకు చూపిద్దామని వచ్చాను, అని చెప్పింది లేని ఆయాసం నటిస్తూ.

చాలా హడావిడిగా వచ్చినట్లున్నారు? అన్నాడు సరోజ ఆయాసం పడటంచూసి.

"అదేం కాదండి! ఉదయంనుండి ఆయాసంగా కళ్ళు తిరుగుతున్నట్లుగా ఉంది'

"అలాగా! ఏదీ నన్ను చూడనీయండి." స్టెత్ చేతిలోకి తీసుకొని సరోజవైపు నడిచాడు.

ఇదే మంచి సమయమని సరోజ అమ్మా! అని కుర్చీమిద తలవాల్చేసింది.

శేఖర్ గబుక్కున వెనక్కుతిరిగి సరోజస్థితి చూసి కంగారుపడి దగ్గరకు వచ్చి సరోజ రెండు భుజాలను పట్టి కుదుపుతూ "సరోజా! సరోజా!" అన్నాడు. అతనిలా పట్టుకునే సరికి సరోజ ఏదో తెలియని తీయని బాధకు లోనైంది.


కావాలనే సరోజ ఉలకలేదు పలకలేదు. సరోజ పలక్కపోయేసరికి రాజశేఖర్ సరోజను మెల్లగా రెండు చేతుల్తో లేవనెత్తి ప్రక్కనున్న బల్లమీద పడుకోబెట్టి చన్నీళ్ళు ముఖంమీద చల్లి ప్రక్కన కూర్చొని సరోజ బుగ్గలను నిమురుతూ "సరోజా! సరోజా! కళ్ళు తెరువు సరోజా! నిన్ను ప్రేమిస్తున్నాను సరోజా. ప్రేమిస్తున్నాను. మనస్ఫూర్తిగా నిన్ను కోరుతున్నాను. నాకోసం కళ్ళు తెరిచి చూడు..." ఇలాగే ఏదో ఏదో అంటున్నాడు.

శేఖర్ అంటున్న ప్రతిమాట అతి శ్రద్ధగా విన్నది ఆమె ఆనందానికి అంతులేకపోయింది. "ఇంతకాలానికి అతని మనసులో నన్నైగల

# ప్లాస్టిక్ పూసలతో బొమ్మలు

## —వి. విజయలక్ష్మి

ఏమండీ లక్ష్మిగారూ! ఏమిచేస్తున్నారు? అంటూ ప్రక్కింటి వసంత వచ్చింది. రా వసంతా, కూర్చో! ఇదిగో బ్యాగులు అల్లగా మిగిలిన ప్లాస్టిక్ పూసలను ఏరంగుకు ఆరంగు వేరు పరుస్తున్నాను. వీటితో ఏదైనా తయారుచేద్దామని వున్నది నాకిక్ అన్నాను. "అవునండీ వృధాగా పారవేసేబదులు ఏదో ఉపయోగకరమైనపని చేయటం మంచిది




కదా! ఇంతకూ ఏమిచేద్దామను కుంటున్నారు' అంది. వీటితో కుర్చీలు, టేబుల్స్, అల్లితే బాగుంటుందని అనుకుంటున్నాను. పూసలతో అల్లిన బొమ్మలు బొమ్మల కొలువులోపెడితే ఎంతో నిండుగా వుంటుందనిపిస్తుంది. మనము చేశామనే తృప్తి మిగులుతుంది అన్నాను మేము ఇద్దరము కలిసి చాలా బొమ్మలు వేశాము. చాలబాగావచ్చాయి మీరుకూడా ఈవిధంగా చేసి చూడండి.

### కావలసిన సామానులు

1. ప్లాస్టిక్ పూసలు
2. సన్నని ప్లాస్టిక్ వైరు
3. చిన్న చిన్న అట్టముక్కలు
4. ముచ్చిరేకులు (తళుకులు)
5. చిన్న కత్తెర
6 చిన్న అద్దము.

ప్లాస్టిక్ పూసలు అన్ని రంగులలోను దొరుకుతాయి వీటిలో కొంచెము లావు పూసలు, సన్నవీ రెండురకాలుగా వుంటాయి. ఈ బొమ్మలకు సన్న పూసలే ఎక్కువ బాగుంటాయి. అన్ని ఫ్యాన్సీ స్టోర్సులోను తులము 30 న. పై, 25 న. పైలకు దొరుకుతాయి. వైరు చుట్టలుగా అమ్ముతారు. ఇవి కూడా ఫ్యాన్సీస్టోరులో చుట్ట 50 పై. 30 పైసలకు దొరుకుతాయి. అట్టముక్కలు, శైండు నోటు పుస్తకాలవి అయితే చాలు 3 అంగుళాల పొడవు, 2 అంగుళాల వెడల్పు వున్న అద్దము కావాలి. అది 15, 20 పైసలు పెడితే దొరుకుతుంది. వైరు దొరకనివారు దారముతో అల్లుకోవచ్చు. కాని వైరుతో అల్లినంత స్టిఫ్‌గా, గట్టిగా రావు ఇదివరలో బ్యాగులు అల్లినవారికి ఇవి తయారు చేయటం చాలా తేలిక.

### తయారుచేసే విధానం

#### చేతులున్న కుర్చీ

మనకునచ్చిన రంగుపూసలు (సన్నవి) ఎన్నుకోవచ్చు. 10 గడులు నిలువు. 10 గడులు వెడల్పు వేయాలి. అప్పుడు చదరంగా ఏర్పడుతుంది. ఈ విధంగా రెండవవైపుకూడా వేస్తే పర్సుమాదిరి తయారౌతుంది. చిన్న అట్టముక్కలను సైజ్ చేసుకొని ముచ్చిరేకులు అంటించి (రంగురంగులవి కూడా వేసుకోవచ్చు) ఈరెండు పొరలమధ్య వుంచి పొరలురెండు జాయింట్ చెయ్యాలి. ఇప్పుడు కుర్చీ బేస్ తయారౌతుందన్నమాట. మరలా 10 గడులు నిలువు. 10 గడులు అడ్డము వేసుకొని మొదటి చదరంమాదిరి చేయాలి. దానిలోకూడా అట్ట పెట్టాలి (అట్ట పెడితే stiffగా వుంటుంది) ఈ రెండు చదరములు (L) ఈ షేప్‌లో జాయింట్ చెయ్యాలి. పైనుండి 5 గడులు వదిలి. హాండ్స్ 10 గడులు పొడవుగా వెయ్యాలి. ఆ హాండ్స్‌ను క్రింద బేస్ చివరల అతకాలి. రెండువైపులావేస్తే చేతులు అయిపోతాయి. ఇక మిగిలినది కాళ్ళు. 5 గడులు చొప్పున వేసి నలుపలకలుగా వేయాలి. 4 కాళ్ళు తయారుచేసి బేస్‌కు అతకాలి. ఇప్పుడు పూర్తిగా కుర్చీ తయారైనది.

[సశేషం]

ప్రేమను తెలుసుకుంది. తనెంత అదృష్టవంతురాలు" అనుకుంది.

సరోజ ఆ ఆనందంలో తెలియకుండానే గబాల్న కళ్ళు తెరిచి లేచి కూర్చుంది. ఆమె అలా లేచి కూర్చోటంతో శేఖర్ క్షణం ఆశ్చర్యపోయి బిగ్గల్ని బిమురుతున్న తన చేతుల్ని గబాల్న వెనక్కు తీసుకొని లేచి యివతలకు రాబోయాడు. కాని అతనికి ఆ అవకాశం కలగనీయకుండా అతని చేయిపట్టి లాగి "కూర్చోండి" అంది

శేఖర్ కూర్చోలేదు. "క్షమించండి ఆవేశంలో..." అప్పైన మాట్లాడక సరోజవైపు చూశాడు.

మీరే నన్ను క్షమించాలి!" అంది ముఖం దించుకొని. నేనా!

"అవును! పడిపోయినట్లు నటించి మిమ్మల్ని కంగారు పెట్టాను."

"అయితే నేనన్నమాటలు .."

"అన్నీ విన్నాను. అసలు మీనోట విందామనే యీ ప్లాను వేసుకొనివచ్చాను." విన్నాను నేను చాలా అదృష్టవంతురాల్ని. మరి వెళ్ళిరానా అని క్రిందకు దిగింది.

శేఖర్ అర్థంచేసుకొని సరోజ చెయ్యిపట్టి ఒక్కసారి ముందుకులాగాడు. సరోజవచ్చి అతనిమీద పడింది. వెంటనే అతనినుండి ఇవతలకు రాబోయిన సరోజను రెండు చేతుల్తో బంధించి తన ముఖాన్ని సరోజముఖానికి దగ్గరగా చేర్చి 'యిప్పుడు చెప్పు!" అన్నాడు.

"ఏమి చెప్పమంటారు!" అర్థంగాలేదా మెకు దేన్నిగురించి అడుగుతున్నారో.

"తెలియదేం పాపం! నిన్ను ప్రేమిస్తున్నానో లేదో నానోటవిన్నావు. మరినీవు నన్ను ప్రేమిస్తున్నావో లేదో నేను నీనోట వినొద్దా! త్వరగా చెప్పాలి" మరింత గట్టిగాబిగిస్తూ అన్నాడు.

"వదలండి! నానోట వినాలంటె మీరెప్పటికి వినలేరు."

"అయితే చేతల్తో చెప్పు"

"చేతలంటె..."

"ఇలా" తన పెదవుల్ని ఆమె పెదవులకు కలిపాడు.

"ఛీ! ఏమిటిది" పెదవుల్ని తుడుచుకుంటూ చిరు కోపంగా అంది.

"ఇదంతా నిజంగా కోపమేనా? అయినా యిప్పుడే యిలా అయితే మరి పెళ్ళయాక... కొంటెగా అన్నాడు.

"వాల్లెండి! ఎవరైనా చూస్తే బాగుండదు" వదిలించుకో బోయింది.

"చూడక పోతే ఫరవాలేదు!"

"ఛీ! ఊరుకోండి! మీ కొంటె మాటలు" అని విడిపించుకొని దూరంగా జరిగి మరి వెళ్ళిరానా!" అంది.

"ఆల్ రైట్! పద నిన్ను మీ యింటి దగ్గర విడిచి పెడతాను" అని తలుపులు వెయ్యమనిచెప్పి వచ్చి కార్లో కూర్చున్నాడు. సరోజ కూడా వచ్చి కూర్చుంది.

పెద్దవారి అనుమతితో సరోజా శేఖర్ల వివాహం జరిగింది. నూతన దంపతులకు కాలం యిట్టే గడిచి పోతోంది.

ఒక రోజు హాస్పిటల్ నుండి యింటికి వచ్చేసరికి సరోజ రోజుమాదిరి ఎదురు రాకపోయే సరికి ఎక్కడికి వెళ్ళిందబ్బా" అనుకొని మెల్లగా మేడ మీది బెడ్ రూమ్‌లోకి వెళ్ళాడు.

సరోజ లైటన్నా వేసుకోకుండా మంచంమీద పడుకొనివుంది. ఎప్పుడూ ఆసమయంలో పడుకోని సరోజను అలా చూసేసరికి శేఖర్ కొద్దిగా కంగరుపడ్డాడు.

మెల్లగా మంచందగ్గరకెళ్ళి నుదుటిమీద చెయ్యి వేసి "సరోజా" అని పిల్చాడు.

మగతగా పడుకున్న సరోజ భర్తపిలుపువిని కళ్ళు తెరచి "ఎంతసేపయింది మీరొచ్చి" అంది లేచి కూర్చొని

"వేళగాని వేళ పడుకున్నావు ఒంట్లో బాగుండ లేదా!" ఎల్పుచూస్తూ అడిగాడు.

"అవును మీకు చెప్దామని రోజూ అనుకుంటాను, కాని......"

"కాని... "అవుతావేం?" ప్రక్కన కూర్చో అన్నాడు.

"మరి... మరి...మీరు తండ్రికాబోతున్నారు అని అతని హృదయంమీద తలదించుకొంది.

"నిజమా!...... ఆనందాన్ని అణచుకోలేక సరోజను హృదయానికి హత్తుకున్నాడు సరోజ అతని హృదయంలో గువ్వలా ఒదిగి పోయింది.

"సరోజా! సరోజా లేవ్వేలే ఏమిటా మొద్దు నిద్ర! లే!" ఎవరో పట్టి లేపుతున్నారు.

స్వప్నాల్లో తేలియాడుతున్న సరోజకు మెలుకువ రాలేదు. 'ఏయ్! విన్నే! ఎనిమిదిదాటింది! లే' వీపుమీద దెబ్బపడింది.

ఆదెబ్బతో సరోజకు మెలుకువవచ్చింది. కాని పూర్తిగారాలేదు. మగతగానే ఉంది. అటునుంచి యిటు తిరిగి పడుకుంది.

"ఇంకా మెలుకువరాలేదా!" అని యింకొకటి చరిచారు. ఇప్పుడు సరోజకు పూర్తిగా మెలుకువ వచ్చింది. కళ్ళుతెరిచి చూసింది. ఎదురుగ్గా నలుగురైదుగురు అమ్మాయిలు మంచంచుట్టూ నిలబడి ఉన్నారు.

వాళ్ళని చూడగానే సరోజ టక్కున లేచి మంచం మీద కూర్చుంది. "ఏమిటి! ఎందుకు మీరంతా వచ్చారు?" అయోమయంగా అందరివైపు చూస్తోంది.

ఏమిటి! నువ్వేనా మాట్లాడేది?" అందరూ నోరు వెళ్ళబెట్టారు.

ఇంకా సరోజ మనస్సులో కల చెరిగిపోలేదు. అందుకనే వాళ్ళు ఎందుకువచ్చారో తెలియనిస్థితిలో ఉంది.

"ఏం! సరోజా! ఏదన్నాకలగన్నావా" అందరూ ఒకేసారడిగారు.

'కలా! నేనా!"

"కాకపోతేమేమా! ఇందాకటినుండి చూస్తున్నాము. కళ్ళయితే మమ్మల్ని చూస్తున్నవి గాని మనసు ఎక్కడో ఉందికదూ! నిన్ను అంతగా ఆకర్షించిన ఆ మన్నీరుడెవడో మాకుకూడా చెప్పవే నుంచంచుట్టూ మూగారు.

అప్పటికి సరోజ మనసు స్థిరత్వానికి వచ్చింది. చప్పున వాళ్ళు ఎందుకు వచ్చారో తెలిసింది వారం రోజులక్రితం అనుకున్న ప్రకారం యీ రోజు పిక్నిక్‌కు వెళ్దామని ప్రోగ్రాము వేసుకున్నారు తనుఅసలు ఆ సంగతే మర్చిపోయింది.

"ఉండండి" ఇప్పుడే వస్తాను అని వాళ్ళు యింకేమి అడగకముందే తీయని కలను తలుసుకుంటూ బాత్‌రూమ్ వైపుకు వెళ్ళింది ★

[10 వ పేజీ తరువాయి]

వ్యవరించాడు.

ఆయన 1965-68 కాలంలో కేంద్రమంత్రి వర్గ విజ్ఞాన సంఘ సలహాదారుడుగానూ 1968-71 కాలంలో సైన్సు - టెక్నాలజీ సంఘంలో సభ్యుడుగానూ ఉన్నారు. ఎలక్ట్రానిక్ పరిశ్రమ అభివృద్ధికి గాను నెలకొల్పిన ఎలక్ట్రానిక్స్ కమిటీకి ఆయన చైర్మన్.

అనేక విజ్ఞాన శాస్త్ర సంఘాల్లో ఆయన గౌరవ సభ్యుడు.

అహమ్మదాబాద్, గుల్మార్గ్, కొడైకెనాల్, తిరువనంతపురం, బొలీవియాలో ఛకల్తయాలో నెలకొల్పిన పరిశోధనా సంస్థల్లో తన విద్యార్థుల సహకారంలో ఆయన సాగించిన కృషిఫలితంగా, కాస్మిక్ కిరణ మార్పుల యొక్క నూతన సంభందాలను కనుగొన్నారు.

## పద్మ భూషన్ బిరుదు

ఆయనకు 1962 లో శాంతి స్వరూప్ భట్‌నగర్ బహుమతి లభించింది. 1966 లో భారత ప్రభుత్వం "పద్మ విభూషణ్" బిరుదిచ్చి సత్కరించింది.

శాంతియుత ప్రయోజనాలకై రోదసీ పరిశోధనలకు వినియోగించేందుకు ఐక్యరాజ్యసమితి సమావేశం ఏర్పాటుకై కొంతమంది ప్రవీణులతో ఒక సంఘం ఏర్పడింది. ఆసంఘానికి డాక్టరు శారాభాయ్ అధ్యక్షుడు. 1968 ఆ సమావేశంవియన్నాలో జరిగింది. అప్పుడు ఆ సంఘానికి ఉపాధ్యక్షునిగానూ, 'సైంటిఫిక్ చైర్మన్'గానూ అయనను ఎన్నుకున్నారు.

గత సంవత్సరం వియన్నాలో జరిగిన అంతర్జాతీయ అణుశక్తి సంస్థ 14వ సాధారణ సమావేశానికి అధ్యక్షత వహించాడు.

ఆయనకింకా అనేక విజ్ఞాన శాస్త్ర సంస్థల్లో పదవులూ, సంబంధాలూ ఉన్నాయి.

ప్రముఖన ర్తకి మృణాళిని ఆయన 1942 లో వివాహం చేసుకున్నారు. ఆయనకు కార్తికేయ అనే కుమారుడూ మల్లిక అనే కుమార్తె ఉన్నారు.

ఆయనశాస్త్రీయవిజ్ఞానాన్ని శాంతియుత ప్రయోజనాలకై వినియోగించాలనే ఆశయాన్ని ఆయన చిత్తశుద్ధి, నిజాయితీ, నేటి యువశాస్త్రజ్ఞులకు ఆదర్శాలు. ఆయన శాస్త్రరంగంలో సాగించిన అపారమైన కృషి వారికి ఉత్తేజం.

ఇటువంటి ఘనమైన శాస్త్రవేత్తకు జోహార్లు:

★